RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 11 | పేజీలు : 4 | బుధవారం 15 జూలై 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే

- ఏఐ యుద్ధాలు చేసినా గెలిచేది సైనికులేనన్న రాజ్‌నాథ్
- విశాఖలో ఐఎన్ఎస్ మహేంద్రగిరి నౌకాదళంలోకి ప్రవేశం
- సంప్రదాయ, ఆధునిక సైనిక శక్తి మధ్య సమతుల్యం అవసరం
- యుద్ధనౌకల నిర్మాణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు
- 'మారిటైమ్ ఇండియా విజన్ 2030'తో ప్రపంచ హబ్‌గా భారత్

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం



- మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన
- రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి
- రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం
- గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు
- కేవిఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి వేళ, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చూపారంటూ గణాంకాలతో సహా ఎండగట్టారు. ఒక వ్యక్తి ప్రాధాన్యతల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, రైతాంగ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని తీవ్రంగా ఆరోపించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టిన చంద్రబాబు, వారి పాలనలో జరిగిన మోసపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. "వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీక అయిన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజియంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పూయని దుస్థితి ఉండేదని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాని దారుణమైన పరిస్థితిని సృష్టించారని మండిపడ్డారు. తాము ఎంతో కష్టపడి పూర్తి చేసిన పట్టిసీమ ప్రాజెక్టును 'వట్టిసీమ', 'దండగ' అని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించిన వారే, అధికారంలోకి వచ్చాక దాని విలువను గుర్తించలేకపోయారని అన్నారు. "నేను ఆ రోజు వారి విమర్శలకు భయపడి ఉంటే, ఈ పదేళ్లలో కృష్ణా డెల్టా పరిస్థితి ఏమై ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. పట్టిసీమ ద్వారా గడిచిన పదేళ్లలో 450 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణాకు తరలించి 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.



## కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు

- పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి
- రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టీకరణ
- పట్టిసీమ ప్రాజెక్టుపై గత విమర్శలను ప్రసంగంలో తిప్పికొట్టిన చంద్రబాబు
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర కృష్ణా-గోదావరి నదీ సంగమం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జలవనరులే అభివృద్ధికి మూలమని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గోదావరి మిగులు జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించి రాయలసీమ, కృష్ణా డెల్టాకు ప్రయోజనం చేకూర్చిన పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆయన కొనియాడారు.

## ఉపఎన్నిక ముందు ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ

### బీజేపీలోకి నలుగురు కీలక నేతలు

- బంకిపుర్ ఉపఎన్నిక వేళ ప్రశాంత్ కిశోర్‌కు ఎదురుదెబ్బ
- పీకే పార్టీ జన సురాజ్‌ను వీడి బీజేపీలో చేరిన నలుగురు నేతలు
- పీకే స్వయంగా బంకిపుర్ నుంచి బరిలో ఉన్న సమయంలో ఈ పరిణామం



బంకిపుర్ అసెంబ్లీ ఉపఎన్నికకు కొద్ది వారాల ముందు, రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ (పీకే) స్థాపించిన జన సురాజ్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు బుధవారం బీజేపీలో చేరారు. బీజేపీ అభ్యర్థిపై పీకే స్వయంగా పోటీ చేస్తున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. బీజేపీలో చేరిన వారిలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జన సురాజ్ తరఫున పోటీ చేసిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త కేసీ సిన్హా, రితేష్ రంజన్, గోపాల్ సింగ్‌లతో పాటు జన సురాజ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బ్రజ్ కిశోర్ సిన్హా కూడా ఉన్నారు. ఈ చేరికలపై బీహార్ బీజేపీ అధ్యక్షుడు సంజయ్ సరయోగి హర్షం వ్యక్తం చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, విధానాలకు ఆకర్షితులై దేశవ్యాప్తంగా విపక్ష నేతలు బీజేపీలో చేరుతున్నారు.

## దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రక్షాళన

- ఓటర్ల జాబితా ప్రక్షాళనకు ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
- నకిలీ, వలస వెళ్లిన ఓటర్లను తొలగించి, అర్హులను చేర్చడమే లక్ష్యం
- ఇప్పటికే ముగిసిన రెండు దశలు
- ఏపీ, తెలంగాణ సహా 16 రాష్ట్రాల్లో మూడో దశ సర్వే
- ఏపీలో ఇంటింటి సర్వే గడువు జూలై 24 వరకు పొడిగింపు
- ఓటర్లు బీఎల్‌వోలకు సరైన వివరాలు ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం



దేశంలో ఎన్నికలను మరింత పారదర్శకంగా, కచ్చితత్వంతో కూడిన ప్రక్రియగా మార్చే దిశగా భారత ఎన్నికల సంఘం (జుజ×) ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అదే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' నకిలీ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా 'ప్రత్యేక ఓటరు జాబితాల సమగ్ర సవరణ' పేరిట ఈ దేశవ్యాప్త ప్రక్షాళన జరుగుతోంది.

బుధవారం 15 జూలై 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## పాసు బుక్కులపై నేతల ఫోటోలు వద్దు...

# బుక్కు రైతు హక్కు..!!

....యాడికి మండలానికి నీరు తెస్తా....ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి

రీ సర్వేలో పాల్గొన్న ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి.





**తాడిపత్రి, జులై 11, సీమ వార్త సాయంత్రం:**

యాడికి మండలం చందన గ్రామంలో రీసర్వే పనులు పూర్తికావడంతో మండల వ్యాప్తంగా 2150 మంది రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుబుక్కులను తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “పాసుబుక్కుపై నేతల ఫోటోలు ఎందుకు? అది మీ కష్టం, మీ భూమి. హక్కు మీకు మాత్రమే ఉంటుంది. రీసర్వే ద్వారా భూ రికార్డులు పక్కాగా ఉంటాయి. ఇకపై భూ వివాదాలకు తావు ఉండదు. యాడికి మండల రైతులకు సాగునీరు అందించడం నా ప్రధమ కర్తవ్యం. చంద్రబాబు గ నాయకత్వంలో రైతు సంక్షేమే మా ప్రభుత్వ లక్ష్యం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గుత్తి మండలం తొండపాడులోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో జరిగిన వివాహ వేడుకకు, పెద్దపప్పూరు మండలం చెర్లోపల్లి గ్రామంలోని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులు, గృహస్తులను ఆశీర్వదించారు.

## పవన్ కోసం ఖాద్రీ నరసింహునికి.... జన సైన్యం హారతులు.

నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.



**కదిరి జులై 15 సీమ వార్త.**

కదిరిలో వెలసిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి గుడి యందు జనసేన పార్టీ కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా జీవితంలోకి రావాలని, ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కోరుకుంటూ స్వామి వారికి అర్చన మరియు పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బ్లూమూన్ శివశంకర్,టీవీ రమణ,రవికుమార్,చిన్నపరెడ్డి, అంజి బాబు, కాకర్ల రామచంద్ర, హరిబాబు,ఇర్ఫాన్,రామ్మోహన్,రాజేంద్రప్రసాద్,చక్రవర్ధన్, రఘు,మేకల చెరువు రామచంద్ర, గంగరాజు, నాగరాజు, రాజశేఖర్, పీరానాయక్ తదితరులు పాల్గొన్నారు

# రామగిరి బంగారానికి.. “బంగారు” కళ..!!

....త్వరలోనే సాకారం కానున్న బంగారం కల

....రామగిరి బంగారు గనుల్లో మైనింగ్ కు త్వరలోనే ఆక్షన్

స్పష్టమైన ప్రకటన చేసిన మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ తో కలిసి మైనింగ్ ప్రాంతం పరిశీలన

గత కార్మికులు, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి

ఇక్కడ ఖనిజాన్ని చోరీ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరిక

జొన్నగిరి కంటే ఎక్కువగా బంగారం ఉందన్న మంత్రి రవీంద్ర

ఇది మా ప్రాంత ప్రజల కల అన్న ఎమ్మెల్యే పరిటాల సునీత





**రామగిరి జులై 15 సీమ వార్త సాయంత్రం.**

రాష్ట్రంలో జొన్నగిరికి మించిన మరో గోల్డ్ మైన్ అందుబాటులోకి రానుందని మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలంలో మూత పడ్డ భరత్ గోల్డ్ మైన్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఇతర జిల్లా టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. బంగారం గనులున్న ప్రాంతాన్ని మొత్తం వారు పరిశీలించారు. అలాగే గతంలో అక్కడ పని చేసిన కార్మికులు, స్థానికులతో మంత్రి, ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర గార్ల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు. బంగారు గనుల్లో పనిచేసిన వారితో అర్జీలు స్వీకరించారు. ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.

**మా ప్రాంత కల ఇది.. పరిటాల సునీత**

ముందుగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బంగారం మైనింగ్ చేస్తున్న సమయంలో ఎంతో మందికి ఉపాధి ఉండేదన్నారు. పరిటాల రవీంద్ర కార్మిక సంఘం నాయకునిగా కూడా పని చేశారని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో మైనింగ్ మూసివేసినప్పటి నుంచి వారికి ఉపాధి కరవైందన్నారు. అంతే కాకుండా విలువైన ఖనిజాన్ని గత వైసీపీ ప్రభుత్వంలో ఇక్కడి నుంచి తరలించారన్నారు. అప్పుడు కేసులు పెట్టేందుకు వెళ్లినా కూడా పోలీసులు స్పందించలేదన్నారు. సుమారు వెయ్యి టిప్పర్ల ఖనిజాన్ని ఇక్కడ నుంచి వైసీపీ నాయకులు తరలించుకుపోయారన్నారు. అంతే కాకుండా మైనింగ్ మళ్లీ మొదలుపెడుతామని చెప్పి ప్రజల్ని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేయగా.. మైనింగ్ ని తిరిగి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఇతర ప్రాంతాల కంటే ఇక్కడ ఎక్కువగా బంగారం దొరుకుతుందన్నారు. ఇక్కడ మైనింగ్ తిరిగి ప్రారంభిస్తే వందలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని.. ఎంతో మంది ఉపాధి లభిస్తుందన్నారు. మా ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం అవుతుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

**జొన్నగిరి కంటే ఎక్కువ బంగారం**

మంత్రి కొల్లు రీవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అపార ఖనిజ సంపద ఉన్నప్పటికీ.. గత పాలకులు మైనింగ్ వ్యవస్థ ను నిర్వీర్యం చేశారని.. కొన్ని చోట్ల దోపిడీకు పాల్పడ్డారన్నారు. ఉన్న మైనింగ్ లను సరిగా నిర్వహించకపోవడం, ఖనిజాన్ని దోపిడీ చేయడం వంటివి చేశారన్నారు. కొత్త వాటి గురించి అసలు ఆలోచించలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక.. మైనింగ్ గ్రోత్ 36శాతం పెరిగిందన్నారు. ఇది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా జొన్నగిరిలో మైనింగ్ ప్రాంభించామన్నారు. అక్కడ రోజుకు ఒక కిలో బంగారం తీస్తున్నారన్నారు. అలాగే ఇప్పుడు రామగిరి ప్రాంతంలో కూడా బంగారం గనులను మళ్లీ తెరిపిస్తామన్నారు. ఇప్పటికే జీఎస్ఐ వారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని.. కేంద్రం కూడా అనుమతి ఇచ్చిందన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 416 ఎకరాల్లో 108 హెక్టార్ల లో మైన్ ఉందన్నారు. జొన్నగిరిలో టన్నుకు ఒక గ్రాము బంగారం వస్తే.. రామగిరిలో టన్నుకు 4గ్రాముల బంగారం లభిస్తుందన్నారు. ఇది క్రమంగా 6.5 గ్రాములకు కూడా చేరుతుందన్నారు. అందుకే చిత్తూరు జిల్లాలో చిగురుగుంట, రామగిరి తో పాటు మూడు ప్రాంతాలను గుర్తించామని.. త్వరలోనే యాక్షన్ పిలుస్తామన్నారు. బ్రిటీష్ కాలం నుంచి 2002వరకు ఇక్కడ మైనింగ్ జరిగింది.. భారత్ మైన్స్ వారు 2001లో ఆపేశారన్నారు. ఇటీవల 2023లో మిషనరీతో పాటు ఇక్కడున్న ఖనిజాన్ని తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇక్కడ మొత్తం 4లక్షల 60వేల టన్నుల ఖనిజం ఉండాలని అందులో లక్ష టన్నుల వరకు చోరీ అయినట్టు తెలుస్తోందన్నారు.

# సమస్యలకు వైద్యమే... రెవిన్యూ క్లినిక్ లక్ష్యం

....ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

...పిజిఆర్ఎస్ అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలి

....ప్రజల నుండి 520 అర్జీలు స్వీకరించిన కలెక్టర్ ఓ ఆనంద్





**అనంతపురం జులై 15 సీమ వార్త సాయంత్రం.**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం రమేష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 520 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం మానిటర్ చేస్తూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం చేయాలని ఆదేశించారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 18వ తేదీన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, జులై నెలకు సంబంధించి వరదలు - సిద్ధంగా ఉన్న ఆంధ్ర థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని, ఇందుకు అన్ని విధాలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిపిఓ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, పశు సంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డ్వామా పిడి సలీమ్ భాష, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, హౌసింగ్ పిడి శైలజ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి వరప్రసాద్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, వికలాంగుల సంక్షేమ శాఖ ఎడి అర్చన, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్లు వసంతలత, యుగేశ్వరిదేవి, రియజుద్దీన్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఆహారంలో రాజీ వద్దు..!!

.....అంగన్‌వాడీ కేంద్రాలు, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఆకస్మిక తనిఖీ

... రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీరెడ్డి

.... నాణ్యమైన ఆహారం, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

....నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఆహార కమిషన్ సభ్యులు హెచ్చరిక

**మడకశిర జూలై 15 జూలై 15 సీమ వార్త సాయంత్రం.**







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి బుధవారం మడకశిర, రొళ్ల, అమరాపురం మండలాల్లోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్, విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయన మడకశిరలోని చిప్లేటి-2 అంగన్‌వాడీ కేంద్రం, రొళ్ల మండలంలోని కల్లురప్పం అంగన్‌వాడీ కేంద్రం, రొళ్ల కేజీబీవీ, అమరాపురం గురుకుల పాఠశాలలను సందర్శించారు.చిప్లేటి కల్లురప్పం అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణులకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం నిల్వలను ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని, హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలను ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని

**రొళ్ల కేజీబీవీ పాఠశాలను తనిఖీ**

రొళ్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారి కి సూచించారు.

**అమరాపురం గురుకుల పాఠశాల సందర్శన.**

అమరాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు నాణ్యమైనవి వాడాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల పంపిణీలో గానీ, మధ్యాహ్న భోజన పథకం అమలులో గానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులపై, సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పర్యటనలో లో డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి,సివిల్ సప్లైస్ డిఎం రాజు నాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, ఎండిఎం ఎడి వినయ్, తహశీల్దార్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, రెవెన్యూ మరియు ఆహార సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

బుధవారం
15 జులై 2026

## శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, మేస్త్రీలతో కమిషనర్ సమావేశం...





**బద్వేల్, జూలై 15 సీమ వార్త. సాయంత్రం** బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయంలో ఈరోజు మున్సిపల్ కమీషనర్ యం. కృష్ణ గారు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు మరియు శానిటేషన్ మేస్త్రీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ, పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణను ప్రతిరోజూ 100 శాతం పూర్తి చేయడంతో పాటు, తడి–పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి వార్డులో రోడ్లు, కాలువలు, ప్రజా ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను వెంటనే గుర్తించి శుభ్రపరచాలని, ఎక్కడా చెత్త నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజల నుంచి అందుతున్న పారిశుద్ధ్య సంబంధిత ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, మేస్త్రీలు తమ పరిధిలోని పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రతిరోజూ పనుల పురోగతిని పరిశీలించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికుల హాజరు, వారికి కేటాయించిన విధులు, వీధుల పరిశుభ్రత, డ్రెయిన్ల నిర్వహణ తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన బద్వేల్ నిర్మాణంలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని కమీషనర్ యం. కృష్ణ గారు పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి. రమణయ్య గారు, ఎఫ్–1 రాజేష్ గారు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, శానిటేషన్ మేస్త్రీలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మ ను కలిసిన.... బద్వేల్ ఇన్‌చార్జ్ సూర్యనారాయణ రెడ్డి.



**బద్వేల్ జూలై 15 సీమ వార్త. సాయంత్రం:** జమ్మలమడుగు నియోజకవర్గంలో దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితమ్మ గారిని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదములు తెలిపారు.

## పాముకాటుతో మహిళ మృతి



**మడకశిర జూలై 15 సీమ వార్త సాయంత్రం** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన సాకమ్మ అనే మహిళ (40) బుధవారం భీమారాయణ పల్లి గ్రామంలో నాగేంద్ర అనే వ్యక్తి దానిమ్మ తోటలో పోలం పనులు చేస్తుండగా సాకమ్మ పాము కాటుకు గురైంది. తోటి కూలీలు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయినట్లు కూలీలు ఆరోపిస్తున్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం వారాంతపు అవగాహన కార్యక్రమం...



**బద్వేల్ జూలై 15 సీమ వార్త. సాయంత్రం** ప్రపంచ జనాభా దినోత్సవం వారాంతపు అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారము బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్ర నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధి లోని సురేంద్ర నగర్ నందు , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం వారంతపు జనాభా దినోత్సవం ర్యాలీ మరియు సమావేశము సెల్ఫీ గ్రూపు వారితో మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జనాభా పెరగడము వల్ల వచ్చే పరిణామాల గురించి అవగాహన కల్పించడం,పిల్లల మధ్య ఎడమ పాడిద్దాం– ఆరోగ్యవంతమైన సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దాం",సరైన సమయంలో గర్భం ధరించడం బిడ్డకు బిడ్డకు మధ్య రెండు నుండి మూడు సంవత్సరాలు సమయశీ ఉండడం మంచిదని చెప్పడం జరిగినది. ఈ సందర్భంగా భవిష్యత్ తరాల కోసం మనమందరం పాటుపడాలని చెప్పడం జరిదినది. అలాగే బిడ్డ బిడ్డ కు ఏడం కొరకు తాత్కాలిక పద్ధతులు అయిన కండోమ్, ఛాయా, మాలా –ఎన్, అశీతరం, ఈ సి పిల్, పి పి ఐ యు సీ డి /కాపర్ టీ ఉపయోగించమని చెప్పడం జరిగినది. జనాభా నియంత్రణ అనేది ప్రతి కుటుంబం ఆరోగ్యనికి, ముఖ్యం గా మహిళల శ్రేయస్ కు చాలా అవసరమును పేర్కొన్నారు, చిన్న కుటుంబం వలన కలిగే ఆర్థిక ఆరోగ్య ప్రయోజనాలపై ఇంకా విస్తరితంగా అవగాహన పెరగాలన్న తల్లి పిల్లలు ఆరోగ్యం బాగుండాలని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కుటుంబా నియంత్రణ పద్దతు పై అవగాహన ముఖ్యమని దేశానికి భారం కాకూడదు అంటే కేవలం చట్టాలు మాత్రమే సరిపోవు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో కుటుంబంపై స్త్రీల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరికి సరి అయిన అవగాహన కల్పించాలని అప్పుడే దేశ సంపద జనాభా సమంగా ఉంది సమాజం అభివృద్ధి పథంలో నడు స్తుంది పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలి లింగ వివక్షత అనేది లేకుండా ఆడైనా మగైనా ఇద్దరు సమానులని పిసిపి ఎన్ డి టీ 1994 చట్టం పైన మరియు వ్యాధి నిరోధక టీకాల, సంక్రమణ అ సంక్రమణవ్యాధుల పైన గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష కాహారం యొక్క ప్రాముఖ్యతను గురించి 108,102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ గురించి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ప్రోగ్రాం గురించి ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ ప్రోగ్రామ్ గురించి, 14 నుంచి 15 సంవత్సరాలలో బాలికలకు హెచ్ పి వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను గురించి, గర్భాశయముఖద్వారా క్యాన్సర్ గర్భాశ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ పై అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి.జనార్ధన్ రావు ఏ ఎన్ యం లు, బి. సుధాధీరావతి,ఆర్. లక్ష్మీదేవి,జి.గురమ్మ అంగనవాడి టీచర్స్ ఆశలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర ఒక్కలిగా కార్పోరేషన్ చైర్మన్



**మడకశిర జూలై 15 సీమ వార్త సాయంత్రం** ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రని మడకసిరా శాసన సభ్యులు ఎంఎస్ రాజు తో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, జీవిత కాల సభ్యులు నాయకులు వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాస్, నరసేగౌడ్, రాజశేఖ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల స్థాయి విస్తృత సమావేశం



**లేపాక్షి జులై 15 సీమ వార్త : సాయంత్రం.** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బుధవారం హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు లేపాక్షి మండల కేంద్రంలో ఉన్న ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ నందు టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో మండల స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటర్ జాబితా సవరణ, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీలు వారిగా పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని పార్టీ నాయకులకు మండల నాయకులు తెలియజేశారు. మరో 10 రోజులపాటు ఎస్ ఐ ఆర్ గడువును పొడిగించడం జరిగింది. గ్రామాల్లోని ఇంకా ఎవరైనా ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొని వారిని గుర్తించి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని నాయకులు సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని వారిలో ఉన్నారు.

## చోలేమర్రి మరియు చిన్నమంతూరు గ్రామ పొలాల్లో లో పొలం పిలుస్తుంది

రైతులకు పంటల బీమాపై అవగాహన

రశాయనక మందులు, ఎరువులు వాడకము పై రైతులకు అవగాహన....

ముఖ్య అతిథులుగ మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ ......



**రొద్దం జూలై 15(సీమవార్త) సాయంత్రం.** మండలము లోని చోలేమర్రి మరియు చిన్నమంతురు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది అను కార్యక్రమం ను గ్రామ వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులు గా మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రైతు సాగు చేసిన రాగి, కంది, మొక్కజొన్న మరియు వేరుశనగ వ్యవసాయ పంటలను వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ పరిశీలించారు. అలాగే పంటల తెగుళ్ళు, రైతులు వాడుతున్న క్రిమి సంహారక మందులు ఏఏవి ఎంత మోతా దులో వాడుతున్నారు అని అడిగి తెలుసుకొని కొని సూచనలు కూడా తెలిపారు.. అదేవిధంగా విత్తనము మీరు కొనేటప్పుడు కూడా జాగ్రత్తగా కొనాలని ఇప్పుడు చాలా రకాల నాసి రకాల వస్తున్నాయి అని కొన్ని మేలుకవాలు వివరించారు. అదేవిధంగా ప్రతి రైతు మీరు సాగు చేసిన పంటలకు మీ సమీపములోని రైతు సేవా కేంద్రములోఈ క్రాఫ్ చేయించుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వం రైతుల కోసం (ఏ పి ఏయిమ్స్ )యాప్ ఉపయోగాలను వివరించారు. ఈ యాప్ ధ్వారా వ్యవసాయ శాఖ సేవలను సులభతరం చేసిందని, రైతులు ఆధార్ తో లాగిన్ అయిన తరువాత రైతుకు సంబంధించి న అన్ని వివరాలు పొందుపరచటముతో పాటు ప్రస్తుతం సాగు చేసిన పంటలు నమోదు చేసుకొంటే దసల వారీగా ఆ పంటలో అవలంభించవలసిన పద్ధతులు ఆశించే చీడపీడలు, వాడవలసిన మందులు గురించి ముందుగానే నోటిఫికేషన్ ధ్వారా సమాచారం అందజేయ పడుతుంది అని మరియు ప్రస్తుతము వ్యవసాయ అనుబంధం శాఖలో అములులో ఉన్న పథకాలు వివరాలు కూడా స్వయంగా తెలుసుకొనే వీలుంది,కాబట్టి రైతులు ముబైల్ లో ఈ యాప్ ని ఇంస్టాల్ చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత యల్ ని నో వర్షాబావా పరిస్థితుల్లో ఏ పి సీ యన్ యఫ్ ఆధ్వర్యములో పి యమ్ డి యస్ పద్దతిలో విత్తన గుళికలు తయారీ విధానం కూడా తెలియజేయడము జరిగింది. అలాగే చోలేమర్రి మరియు చిన్నమంతూరు గ్రామములోని రైతు సేవాకేంద్రా లు దగ్గర రైతులతో ఒక సమావేశన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పంటల బీమా గురించి మండల వ్యవసాయాధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ క్రాఫ్ లోన్ తీసుకునే రైతులు (లోన్ ఫార్మర్స్) ఎవరైనా మీరు ఏ పంట ఐతే సాగు చేస్తున్నారో ఆ పంటకి లోన్ తీసుకోండి. ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం వల్ల పంట నష్టం వాటిల్లితే నష్ట పరిహార బీమా విడుదలయ్యే అవకాశం ఉంటే మీరు వేసిన పంట కాకుండా వేరే పంటకు లోన్ తీసుకుని ఉంటే బీమా సొమ్ము అందదు. రైతులు నష్ట పోవటం జరుగుతుంది కాబట్టి ఏ పంట విత్తుకున్నారో ఆ పంటకి బ్యాంకు రుణం తీసుకుంటూ ఆ పంటకి ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి అదే పంట ను రైతు సేవా కేంద్రం లో కూడా పంట నమోదు చేయించుకోవాలి. పంట రుణం తీసుకోనే రైతులు ( నాన్ లోన్ ఫార్మర్స్) వేరుశనగ కు ఈ నెల లోగా , కంది కి అయితే ఈ నెలాఖరు లోగా కామన్ సర్వీస్ సెంటర్( మీ సేవ) నందు ప్రీమియం చెల్లించాలి. వివిధ పంటలకు చెల్లించాల్సిన ప్రీమియం ఎకరానికి రూపాయలలో

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై మండల యూనిట్ స్థాయి సమావేశంలో తెదేపా నాయకుల చర్చ.....



**గాండ్లపెంట, జూలై 15 సీమవార్త సాయంత్రం** గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బుధవారం నిర్వహించిన మండల యూనిట్ స్థాయి సమావేశంలో తెదేపా నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా ప్రతి నెలా రెండవ బుధవారం చర్చించాల్సిన అంశాల పై మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి మండల బూత్ కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో తలెత్తిన తాగునీటి సమస్య, సిమెంట్ రోడ్ల నిర్మాణం, రహదారుల ఏర్పాటు, కొత్త పింఛన్లు, పక్కా గృహాలు తదితర సమస్యలపై సమావేశంలో నాయకులు చర్చించి తీర్మానించారు. తీర్మానించిన పలు అంశాలను కదిరి నియోజకవర్గం శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి,సిద్ధారెడ్డి,చిన్నోడు, లోకేష్, ఆసిఫ్, ఆనంద్, లోకేష్, అక్రం భాష, సికిందర్, అసరఫ్ వలీ, ఈశ్వర్ రెడ్డి, చంద్ర, రెడ్డి నాయక్, ఆదిరెడ్డి, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీతో రైతులకు యూరియా పంపిణీ....



**గాండ్లపెంట, జూలై 15 సీమ వార్త సాయంత్రం** గాండ్లపెంట రైతు సేవా కేంద్రం నందు బుధవారం ప్రభుత్వం సబ్సిడీ తో సరఫరా చేసిన యూరియా ను సంబంధిత వ్యవసాయ అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో షాదాబ్, తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్ రైతులకు యూరియాను పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీతో సరఫరా చేసిన యూరియాను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, నాయకులు ఆనంద్, అక్రం భాష, సికిందర్, ఆంజనేయులు, ఆదిరెడ్డి, బాబ్జాన్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం

బుధవారం
15 జూలై 2026

# విద్య నైపుణ్యం... ఉజ్వల భవిష్యత్తుకు పునాది




ఏ ఎన్ కె డిగ్రీ, ఎస్ ఎ పి ఎస్ జూనియర్ కాలేజీ ల్లో....ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం.

పాల్గొన్న కరస్పాండెంట్ టెంపుల్ లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య నారాయణ.

**గోరంట్ల జూలై 15 సీమ వార్త సాయంత్రం.** నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో యువతకు ఆధునిక సాంకేతిక, వృత్తి విద్యా నైపుణ్యాలను అందించడం అత్యంత ఆవశ్యకమని, అదే రేపటి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది అని ఏ ఎన్ కె డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కెంపుల లక్ష్మి నారాయణ మరియు ఎస్ ఏ పి ఎస్ ఎయిడెడ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య నారాయణ అభిప్రాయ పడ్డారు. జూలై 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకునే 'ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం' పురస్కరించుకుని నిరుద్యోగ నిర్మూలన, ఉపాధి అవకాశాల మెరుగుదలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కళాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ, కేవలం సాంప్రదాయ విద్యకే పరిమితం కాకుండా, మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ నైపుణ్యాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , కోడింగ్, అలాగే సాంకేతిక అనుబంధ వృత్తి విద్యా కోర్సుల్లో యువత ప్రావీణ్యం సంపాదించాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది ముఖ్య ఉద్దేశాలు నైపుణ్యాభివృద్ధి గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని యువతకు నాణ్యమైన శిక్షణను అందుబాటు లోకి తీసుకురావడం. కృత్రిమ మేధ,డిజిటల్ స్కిల్స్ మారుతున్న పారిశ్రామిక రంగానికి అనుగుణంగా సరికొత్త టెక్నాలజీపై పట్టు సాధించడం. స్వయం ఉపాధి: యువత కేవలం ఉద్యోగాలు వెతుక్కునే వారిగా కాకుండా, సరికొత్త స్టార్టప్‌ల ద్వారా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం. యువతకు సరైన సమయంలో సరైన నైపుణ్య శిక్షణ అందిస్తే, వారు దేశ ఆర్థిక వ్యవస్థను మార్చే చోదక శక్తులుగా మారతారని ఈ సందర్భంగా వక్తలు స్పష్టం చేశారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలు సంయుక్తంగా మరిన్ని ఉచిత నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన సదస్సు లో ఏ ఎన్ కె డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ కెంపుల లక్ష్మి నారాయణ, ఎస్ ఏపీఎస్ ఎయిడెడ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్య నారాయణ , కళాశాల సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది మరియు ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు జయప్రకాశ్, రామాంజినేయులు ు. నరసింహప్ప పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా కోట పుణ్యదీప్



**మడకశిర జూలై 15 సీమ వార్త సాయంత్రం** సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం లో భాగంగా వాసవీ సేవాదళ్ విభాగానికి జిల్లా అధ్యక్షుడిగా కోటా పుణ్యదీప్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసి మంగళవారం రోజున శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోలేపల్లి ప్రశాంత్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ కోటా సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. 2026 ,2028 రెండు సంవత్సరాల కాల పరిమితితో ఈ నియామకం జరపడం జరిగిందని శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలేపల్లి ప్రశాంత్ కుమార్ తెలిపారు. వాసవి సేవాదళ్ విభాగంలో తోటి ఆర్యవైశ్యులకు సామాజికంగా, రాజకీయంగా, తగిన భరోసానిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు, చేపడతామని, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పుణ్యదీప్ తెలియజేశారు. త్వరలో శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ విశిష్ట అతిథిగా నిర్వహించబోయే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేస్తానని ఈ సందర్భంగా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు పుణ్యదీప్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాసవి సేవాదళ్ అధ్యక్షుడు శబరి, వరప్రసాద్ ,పుణ్యదీప్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కోట మహేష్, ఉపాధ్యక్షుడు కోటా ఆదినారాయణ, పాల్గొనడం జరిగింది.

## పార్టీలకు అతీతంగా ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొంటున్న నాయకులు



**మడకశిర జూలై 15 సీమ వార్త సాయంత్రం** మడకశిర పరిధిలోని బూత్ నంబర్ 196, 197, 11వ వార్డు, 12వ, వార్డులో పట్టణ కన్వీనర్ ఓం కుమార్ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా బుధవారం గ్రామ సభను నిర్వహించి ఓటర్లకు ఎస్ ఐ ఆర్ గురించి క్షుణ్ణంగా వివరించి ఓటు హక్కు మన ప్రాథమిక హక్కులలో ఒక భాగం ప్రస్తుత ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో నమోదు చేసుకోకపోతే భవిష్యత్తులో చాలా సంక్షేమ పథకాలు దూరం అవుతాయి కావున ఇంకా ఎవరైనా నమోదు చేసుకోకపోతే ఎలక్షన్ కమిషన్ ఇంకా 10 రోజుల సమయం ఇచ్చింది ఇంకా మిగిలినవి ఏమైనా ఉంటే డోర్ టు డోర్ తిరిగి వెరిఫై చేయాలని అధికారులు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో బి ఎల్ ఓ చంద్రకళ సునీత, బి ఎల్ ఏ రాజశేఖర్ రెడ్డి సనావుల్లా, వైయస్సార్సీపి పట్టణ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు రఘునందన్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నాగభూషణరెడ్డి మొదలగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**మడకశిర జూలై 15 సీమ వార్త సాయంత్రం** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎమ్ పాండురంగప్ప తెలిపారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండల తెలుగుదేశం పార్టీ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు జీకే ఈరన్న ఆధ్వర్యంలో సింగల్ విండో కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్ గురించి ఓటర్ లిస్ట్ చేర్పులు మార్పులు తొలగింపుల గురించి మరియు పార్టీ అందిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల గురించి చర్చించి మండల అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి ఆ తీర్మానాలను నియోజకవర్గ రాష్ట్ర పార్టీ కార్యాలయానికి మై టిడిపి ఆప్లో అప్లోడ్ చేసి పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, తెలుగు యువత నాయకుడు జివిస్ యోగానంద్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, సింగల్ విండో డైరెక్టర్ భరత్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్ప పాలెం నాగరాజు, మల్లీనా మడుగు నారాయణప్ప, కాంతా రాజు, రాష్ట్ర నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు బాగుంటేనే గ్రామము బాగుంటుంది

**లిలిలిరోడ్ బాగుంటే నే ప్రయాణము కు అనుకూలం..**

**భూమి పూజలో మండల కన్వీనర్ యమ్. నరహరి...**




**రొద్దం జూలై 15(సీమవార్త) సాయంత్రం** రోడ్ బాగుంటే నే గ్రామము అభివృద్ధి అవుతుంది, అలాగే రోడ్ బాగుంటేనే ప్రయానానికి సులువుగా ఉంటుంది అని టీడీపి మండల కన్వీనర్ యమ్. నరహరి తెలిపారు. ఈ సందర్బంగా పీ. రొప్పాలా మరియు పరిగి వరకు బీటీ రోడ్ రెనివల్ కోసం మరియు సీసీ రోడ్ వేయడానికి బుధవారం పీ. రొప్పాలా దగ్గర ఏర్పాటు చేసిన భూమి పూజకు ఆయన హాజరయ్యారు. అలాగే అతని తో పాటు మాధవ నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్టప్ప శేషాపురం అరుణ్ రెడ్డి, చిన్నమంతూరు పవన్, శ్రీనాథ్, మాజీ ఎంపీపి నరసింహులు, టైలర్ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ లు అశ్వర్థ నారాయణ,యమ్. నారాయణప్ప, జీ. వెంకటరమణప్ప, తదితరులు హాజరయ్యారు. అందులో భాగంగా ప్రత్యేక పూజలు అనంతరము పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పీ. రొప్పాలా నుండి అక్కంపల్లి క్రాస్ వరకు రెండు కోట్ల యాభై లక్షలు మంజూరు అయినట్లు కాంట్రాక్టర్ శ్రీధర్ తెలిపారు. ప్రతి గ్రామములో సీసీరోడ్లు వేసి గ్రామ శివారులో నుండి బీటీ రోడ్ రెన్యూవల్ చేస్తామని కాంట్రాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు కార్యకర్తలు, కూటమీ ప్రభుత్వం అభిమానులు, డీలర్లు, అనిమేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పుట్టాయిపల్లి గ్రామ పంచాయతీలో... సర్ ప్రక్రియపై సమీక్ష..



**బద్వేల్ జూలై 15 సీమ వార్త సాయంత్రం** పుట్టాయిపల్లి గ్రామ సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ బీరం పెంచల్ రెడ్డి, కల్లూరి వెంకటసుబ్బారెడ్డి. మరియు బాబు రెడ్డి కలిసి పుట్టాయిపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న సర్ ప్రక్రియపై సంబంధిత బీఎల్ ఓ తో సమావేశమై ప్రక్రియ పురోగతి, అమలు విధానం మరియు ఓటరు వివరములు నమోదు అంశాలపై చర్చించారు.ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచిస్తూ, ప్రతి అర్హ ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చొరవతో.... తాగునీటి సౌకర్యం




**ఓబులదేవరచెరువు (జూలై15)సీమవార్త సాయంత్రం:** దిగువపల్లి గ్రామంలో తాగునీటి ఇబ్బంది నెలకొందని స్థానికులు విన్నవించినందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి చొరవ తీసుకొని గ్రామంలో బోరు బాబు వేయించి సమస్య తీర్చారు. వివరాల్లోకి వెళితే.... ఓడి చెరువు మండలం దిగువపల్లి గ్రామంలో తాగునీటి కోసం స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయం టిడిపి నాయకులు అంజినప్ప,పీట్ల సుధాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు.... మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారు.ఇందుకు స్పందించిన వారు వెంటనే గ్రామంలో బోరుబావి వేయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో పోరుబావి వేయించి తాగునీటి సమస్య తీర్చినందుకు స్థానికులు మాజీ మంత్రి పల్లె,ఎమ్మెల్యే సింధూర రెడ్డి లపై హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామస్థాయి సమస్యలు అభివృద్ధిపై... తెలుగు తమ్ముళ్లతో సమీక్ష.

పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో సమావేశం.

హాజరైన హస్తకలవ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.



**గోరంట్ల జులై 15 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పార్టీ కార్యాలయం లో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో లిక్లస్టర్, యూనిట్, బూత్, మరియు గ్రామ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు పార్టీ పరంగా చేపట్టవలసిన అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర హాస్టకళల డైరెక్టర్ సోమశేఖర్ టీడీపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,టీడీపి జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గౌనివారిపల్లి గోరంట్ల సింగల్ విండో అధ్యక్షులు గోపాలరెడ్డి, రవిమోహన్,5 మ్యాన్ కమిటీ మెంబర్ గంగాధర్, గోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు నిమ్మలశ్రీధర్, అజ్మతుల్లా,సింగల్ విండో డైరెక్టర్స్ నబిరసూల్,రవి నాయక్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యధారణి,క్లస్టర్స్ నరేష్ కుమార్ యాదవ వ్, రోహిత్, మేధావి సంగం అధ్యక్షులు నరసింహాప్ప, మాజీ వార్డు మెంబర్ నాగరాజు,మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి,యూనిట్ ఇంచార్స్, బూత్ కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు. పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక సదుపాయాలకై... నిధులు ఎంతైనా వెచ్చిస్తాను.

రూ,10 లక్షల ఖర్చుతో ఆంజనేయస్వామి కాలనీలో డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ.

టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.



**గోరంట్ల జులై 15 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మేజర్ పంచాయతీ లో శ్రీ ఆంజినేయస్వామి కాలనీ నందు సీసీ డ్రైనేజ్ 10 లక్షల వ్యయం తో గుత్తాబాలకృష్ణ చౌదరి టీడీపి మండల కన్వీనర్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఝర్, టీడీపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, టీడీపి జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్, గోరంట్ల టౌన్ కమిటీ సభ్యులు, నాగేనాయక్, అజ్మతుల్లా,నిమ్మల శ్రీధర్, మాజీ వార్డు మెంబర్ నాగరాజు, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి 5మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్, పంచాయతీ కార్యదర్శి గురుమూర్తి,సింగల్ విండో డైరెక్టర్ నబిరసూల్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు మరియు స్టోర్ డీలర్స్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముద్రగడ లేని లోటు... యావత్ జాతికి తీరని లోటు.

హిందూపురంలో ముద్రగడ కు నివాళులు అర్పించిన... బలిజ సంఘ నాయకులు.




**హిందూపురం జులై 15 సీమ వార్త సాయంత్రం.** బలిజ కాపు జాతికే గర్వకారణమైన ముద్రగడ పద్మనాభం మృతి చెందడం యావత్ జాతికే తీరని లోటని సొంత జాతి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడుతూ హిందూపురం పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద ముద్దుగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హిందూపురం బలిజ సంఘం నాయకులు జగదీష్, ఆకుల ఉమేష్, తదితర సంఘ నాయకులు ఆయన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సొంత జాతి కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881